అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 163. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.13.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## సహాయక చర్యల్లో రోబో

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ అచ్చంపేటఅమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన కార్మికులను అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో సాంకేతిక యంత్రాల ద్వారా వెలికితీసే పనులను ముమ్మరం చేశారు. చివరన పైకప్పు నుంచి వాటర్ ఫాల్స్ మాదిరి నీరు వచ్చి చేరుతోంది. నీటితోపాటు రాళ్లు, మట్టి రెస్క్యూ టీంకు ఆటంకంగా మారాయి. టీబీఎం మిషన్ దగ్గర డేంజర్ జోన్‌గా ఉంది. ముఖ్యంగా మల్లెల తీర్థం, మల్లెవాగు, నల్ల కాలువ నుంచి నీటి ఊట అధికమై పనులకు ఆటంకం కలిగిస్తోంది. విద్యుత్‌కు అరగంట అంతరాయం ఏర్పడినా సొరంగం చెరువును తలపిస్తోంది. ఇనుప టీబీఎం మిషన్ ఉండటం వల్ల ముందుభాగంలో కార్మికుల ఆచూకీకి కష్టతరమవుతోంది. ఈ నేపథ్యంలో అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో యంత్రాలను మంగళవారం సాయంత్రం నుంచి వినియోగిస్తున్నారు. మట్టిని కన్వేయర్ బెల్ట్‌కు వేయడం, కార్మికుల ఆచూకీ కనుకోవడంతోపాటు బలమైన రాడ్లను వెలికి తీయడం వంటి పనులు రోబో చేస్తోంది.

## ప్రత్యేక ఆకర్షణగా తండ్రి.. కొడుకు.. కూతురు

హైదరాబాద్:అమృత్ తెలంగాణ:ప్రతిపక్షనేత కె.చంద్రశేఖర్‌రావు, ఆయన కుమారుడు కె.తారకరామారావు, కూతురు కె.కవిత.. బుధవారం ఒకేసారి శాసనసభలోకి అడుగుపెట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 10:55 నిమిషాలకు కేసీఆర్ సభలో అడుగు పెట్టగా..ఆయన వెనకాలే బీఆర్ఎస్ సభ్యులంతా వచ్చారు. కేసీఆర్ ముందువరుసలో తన చైర్‌లో ఆశీనులు కాగా.. సబితా ఇంద్రారెడ్డి పక్కన కేటీఆర్..చివరి నుంచి రెండో వరుసలో కవిత కూర్చున్నారు. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఓవైపు ప్రసంగం చేస్తుండగా.. కేసీఆర్ తన సీట్లో కూర్చొని గవర్నర్ ప్రసంగ కాపీని ఏకాగ్రతతో పూర్తిగా చదివి పక్కన పెట్టేశారు. అంతకుముందు నందినగర్‌లోని ఇంటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి ఉదయం పది గంటలకే చేరుకున్నారు. దీంతో ఆయన ఆరు నెలల తర్వాత సభలో అడుగు పెట్టినట్టు అయింది. అసెంబ్లీలోకి వెళ్లే ప్రధాన ద్వారం వద్ద మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్, కవిత, ఇతర బీఆర్ఎస్ సభ్యులు పుష్పగుచ్చాన్ని అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# స్త్రీలను గౌరవించడం బడి నుంచే మొదలవ్వాలి

**మహిళా, శిశుసంక్షేమ మంత్రి సీతక్క**

**ఆటంకాలను ఛాలెంజ్‌గా తీసుకుని ముందుకెళ్లాలి : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని**

**ఓయూలో జాతీయ సదస్సు**



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్త్రీలను గౌరవించడం అనేది ”అమ్మ ఒడి, చదువుకునే బడి” నుంచే ప్రారంభం కావాలని పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ మంత్రి డా.దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిర్వహించిన ”ప్రమోటింగ్ విమెన్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ, ఫాస్టరింగ్ ఎంపవర్‌మెంట్” అంశంపై ఒక రోజు జాతీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి.కాశీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం విద్యారంగంలోనే కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. నిరంతరం సమాజం కోసం పాటుపడాలనే లక్ష్యమే ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని, తాను అదే నమ్ముతానని చెప్పారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని మాట్లాడుతూ.. మగవారితో పోలిస్తే మహిళలకు విజయాన్ని సాధించడంలో అనేక ఆటంకాలు వస్తా యని తెలిపారు. అయితే, వాటిని ఛాలెంజ్‌గా తీసు కొని ముందుకు వెళ్లాలని సూచించారు. తాను ఒక మహిళగా అన్ని బాధ్యతలూ నెరవేరుస్తూనే, అనేక విజయాలు అందుకున్నానని తెలిపారు. మహిళలకు కుటుంబాల అండ లభిస్తే ఎంతటి లక్ష్యాన్నైనా సాధిస్తారన్నారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ వినడం, రాయడం, మాట్లాడటం అనే నైపుణ్యాలను అలవర్చుకొని, విద్య, ఉపాధి రంగాల్లో కృషి చేయాలని సూచించారు. ఓయూ విద్యార్థుల కోసం సాధ్యమైనన్ని సదుపాయా లు కల్పించడం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం సాయంత్రం సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉన్న త విద్యా మండలి కార్యదర్శి ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ఓయూ ఆర్ట్స్ డీన్ ప్రొ. సయిదా తలత్ సుల్తానా, సామాజిక శాస్త్రాల డీన్ ప్రొ.సి.అరుణ జ్యోతి, ఐసిఎస్ఎస్ఆర్ ఓయూ డైరెక్టర్ ప్రొ.సుధాకర్‌రెడ్డి, సైబర్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ టి.తంగెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రముఖ జానపద గాయని దాస లక్ష్మీ, యూజీసీ డీన్ ప్రొ. బి.లావణ్య, ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కన్వీనర్ ప్రొ. వి.శ్రీలత, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విప్‌లు, ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ ఆగ్రహం..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలు నిరసనలు చేస్తుంటే ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు అడ్డుకోకుండా ఏం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకుంటుంటే ఎందుకు స్పందించలేదని సీఎల్పీ మీటింగ్‌లో వారికి క్లాస్ తీసుకున్నారు. ప్రభుత్వ విప్‌లు పనితీరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో సభ్యుడు ఒక్కో విషయాన్ని పంచుకోవాలని సూచించారు. సభకు సభ్యులందరూ హాజరు కావాలని పేర్కొన్నారు.

# కేరళలో మరో ఆదర్శ ఘటన



అలప్పుజా :అమృత్ తెలంగాణ: ప్రగతిశీల, అభ్యుదయ భావాలకు నిలయమైన కేరళలో మరో ఆదర్శన ఘటన చోటు చేసుకుంది. రాష్ట్రంలోని 165 ఏండ్ల చరిత్ర కలిగిన క్యాథలిక్ చర్చ్‌లో ట్రస్టీగా తొలిసారిగా ఒక మహిళను నియమించారు. సాధారణంగా చర్చ్‌ల్లో ఈ ట్రస్టీ బాధ్యతలను పురుషులే నిర్వహించడం ఇప్పటి వరకూ అనవాయితీగా వస్తోంది. దీనికి భిన్నంగా అలప్పుజా పట్టణ శివారుల్లో ఉన్న అవర్ లేడీ ఆఫ్ అజంప్షన్ చర్చి ట్రస్టీగా 39 ఏండ్ల సుజా అనిల్‌ను నియమించారు. దీంతో ఈ వారం ప్రారంభంలో జరిగిన కార్యక్రమంలో మరో ఇద్దరు పురుష ట్రస్టీలతో పాటు సుజా అనిల్ కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయంపై చర్చి వికార్ ఫాదర్ జేవియర్ చిరామెల్ మాట్లాడుతూ 'మహిళా సాధికారితపై చర్చి యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఒక మహిళా ట్రస్టీని నియమించాలనే నిర్ణయం తీసుకున్నాం' అని తెలిపారు. అలాగే తనకు తెలిసినంత వరకూ కేరళలోని క్యాథలిక్ చర్చ్‌ల్లో ట్రస్టీగా ఒక మహిళను నియమించడం ఇదే మొదటిసారని ఫాదర్ జేవియర్ చెప్పారు. సుజాను ఒక చురుకైన, అంకితభావం కలిగిన సభ్యులుగా జేవియర్ వర్ణించారు. ట్రస్టీగా ఒక మహిళా నియామకాన్ని పరిగణించాలని పారిస్ పాస్టోరల్ కౌన్సిల్‌ను ఫాదర్ జేవియర్ గతంలో కోరారు. దీనికి అనుగుణంగా కొన్ని వారాల క్రితం కౌన్సిల్ చేసిన సిఫార్సుకు కొచ్చిన్ డియోసెస్ ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా సుజా అనిల్ మాట్లాడుతూ 'చర్చి ట్రస్టీగా నియమించబడటం నాకు గౌరవంగా ఉంది. ఇది మహిళా సాధికారత వైపు ఒక ముఖ్యమైన అడుగు. నా తోటి ట్రస్టీలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను' అని చెప్పారు.సోషియాలజీలో డిగ్రీ చేసిన సుజా రెండేండ్లపాటు ఈ పదవిలో ఉంటారు. ట్రస్టీగా సుజా తన సహ-ట్రస్టీలు ఎన్.డి. సెబాస్టియన్, పి. మనోజ్‌లతో కలిసి చర్చి యొక్క ఆర్థిక, ఆస్తుల నిర్వహణలో వికార్‌కు సహాయం చేస్తారు.అలాగే, కేరళ లాటిన్ క్యాథలిక్ అసోసియేషన్ యూనిట్ సెక్రెటరీగా కూడా సుజా పనిచేస్తున్నారు. అంతేకాకుండా ప్రజాప్రతినిధిగా 2015 నుంచి 2020 మధ్య మారరికులం దక్షిణ గ్రామ పంచాయతీలోని 11వ వార్డుకు ప్రాతినిధ్యం వహించారు.

# అది కాంగ్రెస్ ప్రెస్‌మీట్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలేమీ లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలో ప్రజలకిచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేదని తెలిపారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగముందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయనీ, రైతాంగం ఆందోళనలో ఉందన్నారు. 480 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారనీ, వారికి భరోసా ఇచ్చే మాట ఆ ప్రసంగంలో లేకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో 25 శాతం నుంచి 35 శాతానికి మించి రైతు రుణమాఫీ కాలేదని చెప్పారు. రుణమాఫీ అయినట్టు ఆ ప్రసంగంలో చెప్పడం ద్వారా గవర్నర్ స్థాయిని దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన కాలంలో ఉన్న రైతుబంధు ఆపేసి అబద్ధాలు చెప్పారని విమర్శించారు. కేసీఆర్ మీద ద్వేషంతో మేడిగడ్డను రిపేర్ చేయకపోవటంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. చేతగాని రేవంత్ రెడ్డి పాలనలో రైతులు నీళ్ళు లేక అవస్థలు పడుతున్నారని విమర్శించారు. సాగునీటి సంక్షోభం, రైతుల ఇబ్బందుల ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర సచివాలయంలో 20శాతం కమీషన్ లేనిదే బిల్లులు రావడంలేదని చెప్పారు. వీరికి విజన్ లేదు, మన్ను లేదు, ఓన్లీ 20శాతం కమిషనేనని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో అధ్వాన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. దీని గురించి గవర్నర్ ప్రసంగంలో ఒక్కమాట లేదన్నారు. పదేండ్ల పాలనలో రూ. 4.17 లక్షల కోట్ల అప్పులు చేశారంటూ కేసీఆర్ ప్రభుత్వంపై ఎగిసిపడ్డారు కదా? మరి కాంగ్రెస్ సర్కార్ ఒకే ఏడాదిలో రూ. 1.62 లక్షల కోట్ల అప్పు చేయటాన్ని ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పాలన వల్ల వరి ధాన్యం ఉత్పత్తి పెరిగిందని అబద్ధాలు చెపుతున్నారన్నారు. కుంభకోణాలు, 30 శాతం ల్యాండ్ డీలింగ్‌లు, కాంట్రాక్టర్ల నుంచి 20శాతం కమీషన్లు దండుకోవటంలో అధికార పార్టీ నేతలు బిజీగా ఉన్నారని విమర్శించారు. పదవులు కాపాడుకోవటానికి ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులే కమీషన్లు లేకుండా తమ నాయకులు పని చేయట్లేదని చెపుతున్నారని విమర్శించారు. దావోస్ నుంచి గతంలో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించి శ్వేతపత్రం విడుదలకు సిద్ధంగా ఉన్నారా? అని సీఎంను ప్రశ్నించారు. స్వచ్ఛ బయో కంపెనీలో సీఎం సోదరుడు పెట్టుబడి పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగమంతా పచ్చి అబద్ధమనీ, ఇది ఆయన్ను కూడా మోసం చేయడమేనని తెలిపారు. బీసీ కులగణనను ప్రశ్నించిన ఒక ఎమ్మెల్సీని కాంగ్రెస్ పార్టీ తొలగించిందని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ తల్లిని సెక్రటరియట్‌లో, రాహుల్ తండ్రి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెట్టారనీ, వాటిని రెండేండ్ల తర్వాత ప్యాక్ చేసి గాంధీభవన్‌కు పంపుతామని చెప్పారు.

# గవర్నర్ ప్రసంగం.. కౌశిక్ అరుపులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అసాంతం బీఆర్ఎస్ సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అరుస్తూ, సీఎం చైర్, కాంగ్రెస్ సభ్యుల వైపు చూస్తూ చేతులతో సైగలు చేయడం కనిపించింది. ఆయనతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'షేమ్.. షేమ్.. సిగ్గు.. సిగ్గు.. ఫేక్.. ఫేక్.. ఫాల్స్.. ఫాల్స్..' అంటూ అరవడం కనిపించింది. అయితే, వారిని పట్టించుకోకుండా తన స్వరాన్ని పెంచి గవర్నర్ ప్రసంగించారు. ప్రారంభంలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డి బీఆర్ఎస్ సభ్యుల చైర్ల దగ్గరకు వెళ్లి ఏదో చెప్పి వచ్చారు. అప్పటి నుంచి కంటిన్యూగా ఆ పార్టీ సభ్యుల్లో ఎవరో ఒకరు రన్నింగ్ కామెంట్ చేస్తూనే కనిపించారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని గవర్నర్ చదువుతుండగా ఫాల్స్.. ఫాల్స్ అని కౌశిక్‌రెడ్డి నినదించారు. 'ఆడియో, విజువల్ మీడియా సమకూర్చి 566 రైతు వేదికలను ఏర్పాటు చేశాం' అని చెబుతుంటే.. 'మీరు చేయలేదు..కేసీఆర్ చేశారు' అంటూ కౌశిక్‌రెడ్డి అరిచారు. సన్నరకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చొప్పున మొత్తం 1,206 కోట్లు ఇచ్చామని గవర్నర్ చెప్పే సమయంలో 'బోనస్..బోగస్' అని బీఆర్ఎస్ సభ్యులు నినదించారు. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకంపై గవర్నర్ మాట్లాడే సమయంలో 'నిరుద్యోగ భృతి ఏమాయే?' అంటూ కౌశిక్‌రెడ్డి అరిచారు. రాష్ట్రంలో గతేడాది 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని గవర్నర్ చదువుతున్న సమయంలో 'అంతా ఫేక్..కేసీఆర్ ఇచ్చిండు..మీ ఖాతాలో వేసుకున్నారు..' అని మరోమారు చేతులతో సైగలు చేస్తూ అరిచారు. కేసీఆర్ దృష్టిలో పడాలనుకున్నారో ఏమోగానీ.. గవర్నర్ ప్రసంగం ఆసాంతం కౌశిక్‌రెడ్డి అరుస్తూ..చేతులతో సైగలు చేస్తూ నినాదాలు చేస్తూ కనిపించారు. ఒకటెండ్రు సార్లు హరీశ్‌రావు, గంగుల కమలాకర్ వారించినా కౌశిక్‌రెడ్డి మాత్రం వెనక్కి తగ్గలేదు.

# గాంధీ హత్యపై పాఠ్యాంశం అనవసరం



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: జాతిపిత మహాత్మా గాంధీ హత్యపై పాఠ్యాంశం అవసరం లేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. గాంధీ ఎలా చనిపోయారో దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసునని, దానిని మళ్లీ మళ్లీ బోధించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ”గాంధీ హత్యను సిలబస్ నుంచి తొలగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ సంఘటనను 2005లో సిలబస్‌లో చేర్చారు. మీరు దాని గురించి ఆలోచిస్తే, వారు ఎందుకు అలా చేశారో మీకు అర్థమవుతుంది. గాంధీజీ ఎలా హత్యకు గురయ్యారో అందరికీ తెలుసు. దాన్ని మళ్ళీ ఒక సబ్జెక్ట్‌గా చేయడం సరైనదేనా?” అని అన్నారు. రాజ్యసభలో విద్యా మంత్రిత్వ శాఖ పని గురించి జరిగిన చర్చలకు ప్రతిస్పందనగా విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ఈ వింతైన వివరణ వచ్చింది. దేశ సమగ్రతకు లేదా పాలక ప్రభుత్వానికి విరుద్ధమైనదేదీ సిలబస్‌లో ఉండదని విద్యా మంత్రి అన్నారు. హిందీ భాషను రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ఎప్పటికీ ప్రయత్నించదని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. ”భాషా వైవిధ్యాన్ని తిరస్కరించే వారు ఇటువంటి ఆరోపణలు చేస్తారు. ప్రభుత్వం షెడ్యూల్ చేయబడిన 22 భాషలనూ సమానంగా చూస్తుంది. భారత్ పుస్తక యోజన కింద 22 భాషల్లో 1,000 పాఠ్యపుస్తకాలను ప్రచురించాలని ప్రణాళిక చేశాం. దీన్ని ఏ భాషపైనా ఎలా రుద్దవచ్చో నాకు అర్థం కావడం లేదు. నేను భాష ఆధారంగా ఏర్పడిన మొదటి స్థితి నుండి వచ్చిన వ్యక్తిని. తన తల్లి తమిళనాడుకు చెందినది. నాకు కేరళ అంటే చాలా గౌరవం ఉంది. ”నేను ఏ భాషను విస్మరించలేను” అని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. చర్చలో పాల్గొన్న సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ విద్యారంగంతో సహా మితిమీరిన కేంద్రీకరణను అంతం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులను గౌరవించడానికి సిద్ధంగా ఉండాలని, రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి వైవిధ్యాన్ని అంగీకరించాలని సూచించారు.

మణిపూర్ రాష్ట్రపతి పాలనపై ప్రతిపక్షాల విమర్శలు

మణిపూర్‌ను రాష్ట్రపతి పాలన కిందకు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించాయి. మణిపూర్ అల్లకల్లోలంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించలేదని, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రపతి పాలనను ప్రకటించిందని విమర్శించాయి. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించలేని ప్రభుత్వానికి ఆ రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదని మణిపూర్ ఎంపీ ఆల్ఫ్రెడ్ కంగామ్ స్పష్టం చేశారు. మణిపూర్‌ను కేంద్రం, రాష్ట్రం కలిసి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నాశనం చేసిందని టీఎంసీ ఎంపీ సయోని ఘోష్ ఆరోపించారు. మణిపూర్‌ను తుపాకీతో పట్టుకుని శాంతిని పునరుద్ధరించవచ్చనే భ్రమకు వ్యతిరేకంగా అస్సాంకు చెందిన గౌరవ్ గొగోరు హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనీసం ఒక్కసారైనా రాష్ట్రాన్ని సందర్శిస్తారని మణిపూర్ ప్రజలు ఇప్పటికీ ఆశిస్తున్నారని అన్నారు. పార్లమెంటులో ఏవైనా ముఖ్యమైన చర్చలు జరిగినప్పుడల్లా 'అదృశ్యం' కావడం అలవాటుగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. ప్రధానమంత్రి పట్ల తనకు అత్యంత గౌరవం ఉందని, అయితే ట్రెజరీ బెంచ్‌లు మాజీ ప్రధానులను పదే పదే 'అవమానించడం' అలవాటు చేసుకున్నాయని, అయినప్పటికీ వారి ప్రకటనలు ఎల్లప్పుడూ పార్లమెంటరీ రికార్డులో భాగంగానే ఉన్నాయని గొగోరు విమర్శించారు. గొగోరు కొన్ని ”చాలా లోతైన” వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రి సీతారామన్ అన్నారు. ప్రధాని మోడీని సభలో మాట్లాడటానికి కూడా అనుమతించని సందర్భాలు చాలా ఉన్నాయని అన్నారు. అంతేకాకా చాలా సార్లు ప్రధాని మోడీని దుర్భాషలాడారని అన్నారు. దీనికి గొగోరు స్పందిస్తూ గత సమావేశంలో ప్రధానమంత్రి ప్రసంగాన్ని చదవమని గొగోరు ఆర్థిక మంత్రిని కోరారు. ”ఆయన ప్రసంగం మొత్తం మాజీ ప్రధానులను దుర్భాషలాడుతూ ఉంది. ఎదుటవారివైపు వేలు చూపించే ముందు, మూడు వేళ్లు మనవైపు ఉంటాయని చూసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోండి” అని ధ్వజమెత్తారు. అమెరికాతో ”సుంకాలను తగ్గించడానికి” భారతదేశం ఒప్పందం చేసుకుందని వచ్చిన నివేదికలపై ప్రధాని మోడీ ప్రతిస్పందనను వినాలని ప్రతిపక్షం కోరుకుంటున్నందున తాను ఈ అంశాన్ని లేవనెత్తానని గొగోరు అన్నారు.

# గద్దర్ అవార్డులపై దిల్ రాజు కీలక ప్రకటన..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 2014 నుండి 2023 వరకు ఏడాదికో ఉత్తమ చిత్రం చొప్పున గద్దర్ అవార్డులను ప్రకటిస్తామని ప్రముఖ సినీ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ చైర్మన్ దిల్ రాజు వెల్లడించారు. ఏప్రిల్‌లో అంగరంగ వైభవంగా అవార్డుల వేడుకను నిర్వహిస్తామని తెలిపారు. తెలుగుతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా గద్దర్ అవార్డుల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి కొన్ని మార్పులతో పాత విధానాన్నే అమలు చేస్తామని చెప్పారు. గద్దర్ అవార్డుల విధివిధానాలను ఖరారయ్యాయని తెలిపారు. సినిమా అవార్డుల అంశాన్ని వివాదం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో గౌరవ అవార్డులు ఇస్తామని వెల్లడించారు. 'సింహా' అవార్డుల దరఖాస్తులకు డబ్బులను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా అభివృద్ధి విషయంలో బిజెపి బీఆర్ఎస్ విఫలం

## కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఉనికి కాపాడుకోవడానికి మీడియా ముందు పాకలాడుతున్న బిజెపి బిఆర్ఎస్ నేతలు పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజా సమస్యలపై కేంద్రం నిలదీయని జోగు రామన్న బీజేపీ ఎల్పీ ఉపనేతగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే పాయలశంకర్ విఫలం కేంద్ర పరిధిలోని అంశాలు 10 సంవత్సరాలు అడగలేని వీరిద్దరూ ప్రస్తుతం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి విషయంలో బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఆదిలాబాద్ ప్రజలకు కనీస అభివృద్ధి కూడా చేయలేకపోయారు. బిజెపి ఎంపీ ఏం చేశారు రెండు సార్లు ఎంపీగా గెలిచినప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం తరలింపును ఆపేంత శక్తి లేకపోవడం వాళ్ల వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోంది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి భూమి సిద్ధం చేసినా, సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మడానికికేంద్రం ఆదేశాలిచ్చిన స్థానిక బిజెపి నేతలు పట్టించుకోవడం లేదు. రైల్వే ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేయించడంలో బిజెపి ఎంపీ ఏమాత్రం చొరవ చూపించలేదు. బిజెపి ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ఓటు అడిగే సమయంలో అభివృద్ధి మాటలు చెబుతారు, గెలిచాక ప్రజలకు కనిపించరు. రోడ్లు, విద్య, వైద్యాన్ని మెరుగుపరిచే దిశగా ఒక్క అడుగు కూడా వేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టే విషయంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇక బిఆర్ఎస్ నేతల విషయానికొస్తే, రాష్ట్రంలో అధికారంలో ఉన్నపుడు గిరిజన విశ్వవిద్యాలయాన్ని ములుగుకు తరలించిన తీరు వారి నిర్లక్ష్యాన్ని చూపుతోంది. కేసీఆర్ హయాంలో ఆదిలాబాద్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది.



మీడియా సమావేశం మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

నిధులు మంజూరు చేయించడంలో, ప్రాజెక్టుల నిర్మాణంలో బిఆర్ఎస్ నేతలు పూర్తిగా చేతులెత్తేశారు. మాటలు కాదు – చేతలు కావాలి!ఆదిలాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో కొనసాగుతుంది.ప్రజలకు గౌరవం కలిగించేది – కాంగ్రెస్ ప్రభుత్వమే అని... కార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని పీఆర్టీయూ ఫంక్షన్ హాల్ లో జరిగిన మావల గ్రామానికి చెందిన సుష్టపు చిన్న రాజన్న, లక్ష్మీ దంపతుల కుమారుడు రాజేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆయన వెంట మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, టౌన్ ఉపాధ్యక్షులు రంజిత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడిసేన వెంకట్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటేష్, దినేష్, నల్ల సుభాష్ రెడ్డి, కుంట భోజన్న తదితరులు పాల్గొన్నారు.



నూతన జంటను ఆశీర్వదిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

జైనథ్ సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

పిప్పర్ వాడ,పెన్ గంగా, బోరజ్ చెక్పోస్టులను పరిశీలించిన జిల్లా ఎస్పీ.

సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహణ.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తనదైన శైలిలో జిల్లాలో ఆకస్మిక పర్యటనలతో పోలీసు యంత్రాంగం చేస్తున్న విధులను పరిశీలించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈరోజు జైనథ్ పోలీస్ స్టేషన్ను, అదేవిధంగా సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. సిబ్బంది చేస్తున్న విధులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వివిధ కేసుల్లో లభ్యమైన వాహనాల పై సిబ్బందిని అడిగి ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దుతో ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలు, నమోదయితున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్టేషన్ ఆవరణలో ఒక మొక్క నటడం జరిగింది. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. రిసెప్షన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రికార్డులు, స్టేషన్ రికార్డులను, లాకప్, రైటర్, సాంకేతిక నిపుణుల కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో మరియు ఆఫ్లైన్లో నమోదు చేస్తూ బాధితులకు సత్వర పరిష్కారాన్ని అందజేయాలని తెలిపారు. సరిహద్దు మహారాష్ట్రతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పూర్తిగా రూపుమాపే దిశగా నిరంతరం సక్రమంగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి స్థల పురాణాన్ని తెలుసుకున్నారు. ఆలయాన్ని కలియతిరిగి పరిశీలించి దైవ దర్శనం చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఆలయ అధికారులు జిల్లా ఎస్పీని సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందించి గౌరవించారు. తదుపరి జైనథ్ పోలీస్ స్టేషన్లో వచ్చే పిప్పర్ వాడ టోల్ ప్లాజా ను, పెన్గంగా వద్ద సరిహద్దును, బోరజ్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సీఐ డీ సాయినాథ్, ఎస్సై వి పురుషోత్తం, పి ఎస్ ఐ మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు చేస్తే ఫారెస్ట్ అధికారులపై తిరుగుబాటు తప్పదు : గోడంగణేష్-తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్

### అన్యాయంగా అరెస్టు చేసిన వారిని వెంటనే బేసిరతుగా విడుదల చేయాలి లేకుంటే ఆసిఫాబాద్ ఫారెస్ట్ జిల్లా కార్యాలయం ముట్టడి చేస్తాం

### అటవీ అధికారులు ఆదివాసీ చట్టాలను హక్కులను కాలరాస్తు ఆదివాసీలకు వ్యతిరేకంగా పోవడం ఏ మాత్రం సబబు కాదు

### నిజ నిర్ధారణ చేయకుండా అమాయక కొలం ఆదివాసి ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : టైగర్ జోన్ పేరిట ఆదివాసి గ్రామాలను తరలించే కుట్రలు ఇకనైనా అపాలి లేకుంటే ఆదివాసుల ప్రతాపం ఫారెస్ట్ అధికారులు చూస్తారు మావల కొమురం భీం కాలనీ లో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీన గోడం గణేష్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల పై తీవ్రస్థాయిలో ధ్వమెత్తి హెచ్చరించిన రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రింగారిట్ గ్రామంలో గత వారం రోజుల కిందట అదే గ్రామానికి చెందిన గ్రామ పటేల్ కోవ జంగు, కోవ రాము లను చెట్లు నరికారు అనే నేపంతో అక్రమంగా అరెస్ట్ చేసిన అమాయక ఆదివాసిలను అటవీశాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశరత్తుగా వెంటనే విడుదల చేయాలి వారిపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి అటవీ శాఖ అధికారుల ఆగడాలు మిన్నంటిపోతున్నాయని, అమాయక ఆదివాసులను టార్గెట్ చేసి, టైగర్ జోన్ ఓపెన్ క్యాస్టల పేరిట ఆదివాసి గ్రామాలను తరలించే కుట్ర చేస్తున్నారని అన్నారు, ఇటువంటి చర్యలకు పోతే అదివాసులు ఊరుకోరని అడవి నే నమ్ముకొని బతికే వాళ్ళు అడవి నాశనం చేసే పని ఎప్పుడు కూడా చేయరని కానీ కోవ రాము, కోవ జంగు అనే కోలం ఆదివాసుల ముమ్మాటికీ అక్రమ అరెస్టు అని అన్నారు, నిన్నటి రోజున తుడుందేబ్బ నాయకులు వెళ్లి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సందర్శించగా అక్కడ ఎటువంటి అడవిని చెట్లను నరికేసిన ఆనవాళ్లు కూడా లేవని కేవలం మేకల గొర్రెల కాపరులు కొట్టిన పొదల్లు ఉన్నాయని దానికి బిట్ మరియు సేక్షన్ అధికారులు DFO దగ్గర వెళ్ళి మాట్లాడి పంపుతామని మాయ మాటలు చెప్పి తీసుకెళ్ళి వారిని అన్యాయంగా అరెస్టు చేసుకొని జైలు కి పంపడం



ఇది హేయమైన చర్యగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, వారిని వెంటనే విడుదల చేయకుంటే మాత్రం అతి త్వరలోనే జిల్లా అటవీ శాఖ కార్యాలయాన్ని ఆదివాసి ప్రజలతో ముట్టడి చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోయం లలిత అదిలాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షురాలు పుష్పక్ నాగరావ్ గెడం గణేష్ గేడం అనంద రావు,వెట్టి పార్వతి బాయ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారులి

# విద్యార్థులకు కళ్ళజోడు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ రూరల్ బంగారిగూడ ఆదర్శ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ RBSK ద్వారా ప్రతీ స్కూల్స్, హాస్టల్ విద్యార్థులకు గతవారం నుండి నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలలో భాగంగా జిల్లాలో 1780 మంది నీ గుర్తించడం జరిగిందనీ, బంగారిగూడ మోడల్ పాఠశాలలో 18 మందికి దృష్టి లోపం ఉందని గుర్తించి కళ్లద్దాలు అందజేయడం జరిగిందనీ అన్నారు. కంటి సమస్యలు రాకుండా ప్రతీ ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని, rbsk ద్వారా కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ORS ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్, rbsk శ్రీనివాస్, డాక్టర్ సర్వరాజ్, నరేందర్, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా ఉద్యోగాలు నియమిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి.. ఖబర్దార్..

## ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హోదాలో నిండు శాసనసభ సాక్షిగా మాట్లాడుతూ... ఇంతకు ముందు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా ఆర్డినెన్సు తీసుకువచ్చి అయిన వర్గీకరణ అమలు చేస్తానని మాదిగలకు హామీ ఇచ్చి...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 మరియు తదితర పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ మరియు ఉప కులాల విద్యార్థి నిరుద్యోగులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరిని/నమ్మకద్రోహన్ని నిరసిస్తూ...తక్షణమే పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో "రిలే నిరాహార దీక్ష" అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట అసమర్ధ పాలకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి మాదిగల నోటికాడి కూడును మాలల ఒత్తిడికి తలకి దోచిపెడుతూ మాదిలకు తీరని ద్రోహం చేస్తున్నాడు.. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పుట్టగతులు లేకుండా చేయడమే మాదిగల పంతంగా మారబోతది.. కావుఇకనైనానా ముఖ్యమంత్రి మేలుకొని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ప్రతి ఉద్యోగంలో మాదిగలకు వర్గీకరణ కోరుకునే దళితులకు న్యాయం చేసే విధంగా ముందుకు రాకపోతే కాంగ్రెస్ పార్టీ మీద మాదిగల యుద్ధం మొదలవుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.. ఈ నిరసన దీక్ష లో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, సందూరి వినయ్ సాగర్ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ,టౌన్ ప్రెసిడెంట్, మడిపల్లి మనోజ్ మాదిగ, రూరల్ మండల అధ్యక్షులు తరుడి శంకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ, పెద్దింటి సూర్య ప్రసాద్ మాదిగ, భిక్కీ దేవదాస్, తరుడి అంజన్న, బత్తిని గంగయ్య, మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు..

# కిష్టాపూర్ కేజీబీవీ పాఠశాలలో ట్వినింగ్ స్కూల్ ప్రోగ్రాం




జన్నారం:అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలోని కిష్టాపూర్ కేజీబీవీపాఠశాలలో, మండలంలోని రేండ్లగూడ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ట్వినింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాం నిర్వహించారు. బుధవారం రేండ్లగూడ పాఠశాల విద్యార్థులు, కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ కి వెళ్లి ఆ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, హాస్టల్ విద్యార్థుల పరిస్థితులు, విద్యా బోధన, భోజన సౌకర్యాలు వివిధ అంశాలను కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాణిని అడిగి తెలుసుకున్నారు.భోజన వసతుల గురించి పూర్తి వివరాలుసేకరించారు. రేండ్లగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు విమల సుజాత శ్రీలత మంజుల తదితరులున్నారు.

# పసుపు రైతుల అభివృద్ధే లక్ష్యం

ఆలూర్(ఆర్మూర్) : అమృత్ తెలంగాణ:పసుపు రైతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం పసుపు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పసుపు సాగు విస్తరణ, మార్కెట్ సదుపాయాలు, ధర స్థిరీకరణపై ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మార్కెట్‌లో రైతులకు మద్దతు ధర లేని పంటలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాస్తే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం నిపుణులు పసుపు ఉత్పత్తి మెరుగు పరిచేందుకు ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై వివరించారు. రైతులు తమ అనుభవా లు పంచుకుని, పసుపు ధర స్థిరత్వం, ప్రభుత్వ మద్దతు ధర, ఎగుమతి సౌకర్యాలపై తమ సమస్యలు తెలియజేశారు. జాతీయ పసుపు బోర్డు రైతుల కండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.



## ఎమ్మెల్సీ అంజి రెడ్డిని గెలుపొందిన తర్వాత కలిసిన జిక్రాంతి కుమార్ బిజెపి సీనియర్ నేత




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అంజిరెడ్డి నూతనంగా ఎమ్మెల్సీ గెలుపొందిన తర్వాత కలిసిన బిజెపి నేత జి క్రాంతి కుమార్ ఎమ్మెల్సీ గెలుపులో మొదటి నుండి బిజెపి అభ్యర్థికి తన మద్దతు ఉంటుందని ఉమ్మడి అదిలాబాదు గట్టిగా ప్రయత్నం చేశాడని ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు జి క్రాంతి కుమార్ ని అభినందించారు కాంతి కుమార్ మాట్లాడుతూ టికెట్ ఎవరికిచ్చిన వారికి పని చేస్తానని గతంలో ఆయన పేర్కొన్నారు గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ లో నాలుగు ఎమ్మెల్యేలు ఉన్నాయి కాబట్టి కచ్చితంగా ఎమ్మెల్సీగా బిజెపికి అవకాశాలు ఎక్కువ ఉందని గతంలో పేర్కొన్నారు కాబట్టి ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ని కలిసిన మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ రణ దివ్యానగర్ చిన్నారి రేప్ విషయం చిన్నారి ఫ్యామిలీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగం కోసం జిల్లా కలెక్టర్ కలవడం జరిగింది. జిల్లా కలెక్టర్ రిమ్స్ హాస్పిటల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని డైరెక్టర్ రిమ్స్ జై సింగ్ రాథోడ్ ఆదేశాలు జారీ చేశారు ' అదేవిధంగా ఆల్ పొలిటికల్ మైనారిటీ నాయకులు డైరెక్టర్ నీ కలిశారు

## కొత్తగా వచ్చిన ఎస్పీ అఖిల్ మహాజన్ కలిసిన మాజీ డిసిసి అధ్యక్షులు సాదిక్ ఖాన్




నూతన ఎస్పిని సన్మానిస్తున్న మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఎస్పీ నూతనంగా వచ్చిన తర్వాత సాజిద్ ఖాన్ శాల్వ తో కప్పి సన్మానం,చేశారు రమజాన్ మాసం లో డేట్స్ ఇచ్చినారు డీఎస్పీ జీవన్ రెడ్డి గారి కి మర్యాద పూర్వకంగా కల్సిన మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ కలిసిన వారిలో అక్తర్ సాహబ్,మునిర్ సాహబ్,జిల్లా సేవ దాల్ మోతి రామ్, రసూల్ సాహబ్ , ముర్తుజ సహాబ్, వసీం సహాబ్ గౌస్ సహాబ్ ,సబీర్ సహబ్, ఖాయుమ్ సాబ్ పాల్గొన్నారు

## గ్రీవెన్స్ డే సందర్భంగా భైంసా పట్టణం లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపిఎస్

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి బుదవారం భైంసా పట్టణం లో ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు భైంసా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏ.ఎస్పి భైంసా, భైంసా గ్రామీణ సర్కిల్ ఇనస్పెక్టర్ నైలు, ఎస్ఐ అశోక్ మరియు క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితలో నిర్మల్ జిల్లా ముందుడాలి

కుబీర్: అమృత్ తెలంగాణ:ఈనెల జరిగే పదో తరగతి పరీక్షల్లో నిర్మల్ జిల్లాలోనే కుబీర్ మండలం మొదటి స్థానంలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలనీ ఎస్సీ కార్పొరేషన్ ఈ డి శంకర్ అన్నారు. బుధువారం మండలంలోని మలేగాం ఉన్నాత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెల్లి విద్యార్థులతో మాట్లాడారు. ఈ నెల 21నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని తెలిపారు. అదే విదంగా ఉపధ్యాయులు విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయంలో ఒకే గంట పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అన్ని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. వెనుక పడ్డ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్దా తీసుకుని వారికి మంచి మార్కులు వచ్చేలా చూడలని అన్నారు. అనంతరం పాఠశాలకు సంబదించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల విద్యాధికారి విజయ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీలా హైమద్ సి ఆర్ పి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# చరిత్రపై వక్రకళ

అబద్దాల వక్రీకరణలో సినిమా డైరెక్టర్లు.........రాజకీయ నాయకుల

డబ్బులకు కక్కుర్తి పడి స్క్రిప్టే మార్చేస్తున్న డైరెక్టర్లు...........

సినిమాలు చూసి ఆశ్చర్య పోతున్న మేధావులు ప్రజలు......

నిజాల్ని చూపించాల్సింది పోయి

అబద్దాలతో చరిత్రల్ని మార్చేస్తున్న డైరెక్టర్లు వారి వాళ్లకం చూసి సిగ్గుపడుతున్న సమాజం.






అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

అమృత్ తెలంగాణ సంపాదకీయం చరిత్రపై దుమ్మెత్తి పోయటానికి ఇపుడు కళారంగాన్ని సాధనంగా వాడటం మొదలయింది. వాస్తవాలను కనుమరుగుచేసి, వక్రీకరణలతో కళారస గుళికల తయారీలో తలమునకలవుతున్న పాలకుల ఫీట్లు చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఆ వక్రీకరణలన్నీ ద్వేషంతో నింపడాన్ని, ఉన్మాదాన్ని పెంచడానికి ఉపయోగించడం అత్యంత దారుణమైన విషయం. మీరు గమనించినట్లయితే గత పదేండ్లలో మన బాలీవుడ్, టాలీవుడ్, ఇతర భాషా సినీ రంగంలో చారిత్రక సంఘటనలను మాతృకగా తీసుకుని వాటికి మతపరమైన ద్వేషాగ్నులు నింపే కథనాలను జోడించి వండి వారుస్తున్న సినిమాలు విపరీతంగా వస్తున్నాయి.

'పద్మావతి', 'బాహుబలి', 'ఆది పురుష్', 'రజాకార్', 'కేరళ ఫైల్స్', 'కాశ్మీరీ ఫైల్స్' ఇలా అనేక సినిమాలు ఆరెస్సెస్, బీజేపీ అనుకూల హిందూత్వ, జాతీయవాదానికి అనుకూలంగా నిర్మించడం, వాటిని ఎన్నికల సందర్భంలో విరివిగా ప్రదర్శించి, రాజకీయ ప్రయోజనాన్ని పొందాలనే ప్రయత్నం చేయడం గమనించవచ్చు. మనువాద అణచివేతకు, దురహంకారానికి వారసులుగా ఉన్న వీరు, వీరుల, నాయకుల వారసత్వాన్ని పొందేందుకు చరిత్రనే వక్రీకరిస్తూ, అందరి కళ్లల్లో ద్వేషం పోస్తున్నారు. అందుకు సినిమా మాధ్యమాన్నీ పదునైన ఆయుధంగా ఎక్కుపెడుతున్నారు.

ఛావా సినిమా అందుకు ఓ చక్కని ఉదాహరణ. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా అని చెపుతున్న దీనిలో అన్నీ అతిశయోక్తులు, వక్రీకరణలు నింపి మన ముందుకు తెచ్చారు. ఛత్రపతి శివాజీ గురించిన చరిత్ర ప్రసిద్ధ మయినది. తల్లి జిజియాభాయి గురించి కూడా మనం చదువుకున్నాము. గతంలో ఎప్పుడో తెలుపు నలుపులో శివాజీపై మరాఠీ సినిమా కూడా వచ్చింది.

అందులో శివాజీ మరాఠా రాజ్యాధికారం స్వీకరించే సమయంలో గుడిలో పూజచేసి, వీర తిలకం దిద్దాల్సిన పూజారులు, శూద్రులకు వీర తిలకం దిద్దలేమని నిరాకరిస్తారు. అపుడు వేరే ప్రాంత బ్రాహ్మణులు వచ్చి, వారి ఎడమకాలు బొటనవేలుతో శివాజీ తలపై తిలకాన్ని దిద్దినారని చరిత్ర ఆధారంగా విన్నాము. ఇంతటి వివక్షను మనువాదుల నుండి ఎదుర్కొన్న రాజు ఛత్రపతి శివాజీ ఇప్పుడు ఛత్రపతి శివాజీ హిందువుకు ప్రతినిధిగా వీరంగం వేస్తున్నారు ఈ సంఘ పరివారపు సనాతనులు.

ఇది కదా విచిత్రమంటే! ఇపుడు అతని కుమారుడు శంభాజీని హీరోను చేసి, ఔరంగజేబును క్రూరునిగా చూపి, హిందూ మత ద్వేషిగా చిత్రీకరించే వంటకు 'ఛావా'ను వండారు. వాస్తవంగా శంభాజీని ఔరంగజేబుకు పట్టించిన వారు హిందువులే. శంభాజీని నిర్మూలించాక మరాఠాను ఏలింది కూడా హిందువులే. అసలు శంభాజీ అంత గొప్ప వీరుడు అని తెలిపే చారిత్రక ఆధారాలు ఏమీ లేవు. ఔరంగజేబు ఆరవ మొగలు చక్రవర్తి. దాదాపు యాభై ఏండ్లు పాలించాడు.

ఇతను లక్షలాది హిందువులను ఊచకోత కోసాడని, వేలాది ఆలయాలు ధ్వంసం చేశాడని ప్రచారం చేస్తారు. వీటికి సరైన ఆధారలేవీ లేవు.

సోదరులను, సంతానాన్ని హత్యలు చేయించాడని, జిజియా పన్ను విధిం చాడని చెబుతారు. అయితే రాజ్యాధికారం కోసం, అధికారం స్థిరపరచుకొనేందుకు, దాయాదులను తొలగించడం రాచరిక వ్యవస్థలో సహజం. డా॥ బి.ఎన్.పాండే పరిశోధక రచన ప్రకారం, రాజకీయ కారణాలవల్ల పన్నెండు ఆలయాలను, కొన్ని మసీదులను ధ్వంసం చేశాడని, వందకు పైగా హిందూ ఆలయాల నిర్మాణానికి, పోషణకు సహాయం చేశాడని, మతపరమైన తటస్థతను పాటించాడని తెలిపారు. సంస్కృతం నేర్చుకుని, ఉపనిషత్తులను, కావ్యాలను అనువాదమూ చేయించాడు. చక్రవర్తుల విలాస జీవితాన్ని తిరస్కరించాడు కూడా. అలాంటి ఒక చక్రవర్తిని, తమ మత విద్వేషానికి వాడటం దుర్మార్గం. అలసు దుర్మార్గాలు, హత్యలు చేసిన వారందరూ హిందూ వ్యతిరేకులేననే అసత్య ప్రచారం నిరంతరాయంగా చేస్తూనే ఉన్నారు.

ఒకసారి పరిశీలిస్తే గాంధీని చంపినవాడు హిందువే అయిన బ్రాహ్మణుడు.

ఛత్రపతిపై కత్తివేటు వేసిన భాస్కర్ కులకర్ణి బ్రాహ్మణుడే. శివాజీ స్వరాజ్యాన్ని కబలించిన బాలాజీ విశ్వనాథ్ బ్రాహ్మణుడే. జ్యోతిరావ్ ఫూలే గారిని చంపటానికి వ్యక్తులను పంపిన కేశవభట్ బ్రాహ్మణుడే. శంభాజీని ఔరంగజేబుకు పట్టిచ్చిన రంగనాథ స్వామి బ్రాహ్మ ణుడు. దీన్ని ఆసరా చేసుకుని మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం ఎప్పుడయినా జరిగిందా! ఎప్పుడో కొన్ని వందల ఏండ్ల క్రితం జరిగిపోయిన చరిత్ర ఘటనలపై ద్వేషాన్ని నూరిపోయటం ఏ రకమైన సాంస్కృతిక హీనత్వం! చరిత్రలో హిందూమతంలోనే వైష్ణవ, శైవ యుద్ధాలు జరిగాయి కదా! వాటినీ ఇపుడు తిరగోడ్తారా! వైరాన్ని ఎగదోస్తారా!

భారతదేశం అనాదిగా మత వైవిధ్యానికి, భిన్నసంస్కృతుల మేళవింపుకు ప్రసిద్ధి. హిందూ ముస్లిం, క్రిస్టియన్ల మధ్య సాంస్కృతిక సామరస్యాన్ని సూచించే దర్గాలు, సూఫీ సంతులు, పండుగలు, పీర్ల ఉత్సవాలు, రొట్టెలు పండుగలు, ప్రజలందరూ దీన్ని దెబ్బకొట్టి ప్రజల్లో విభజన సృష్టించేందుకు, శత్రుత్వాన్ని పెంచేందుకు వీళ్లు పూను కోవడాన్ని ప్రజలు ఆలోచించి తిప్పికొట్టాలి. సినిమాలు తీస్తున్నవారూ చరిత్రకు వక్రభాష్యం చెప్పటమూ మాను కోవాలి. ఇప్పటికే కోర్టు కేసు ఎదుర్కొంటున్న 'ఛావా' దర్శకుడు వక్రీకరణలపై క్షమాపణలు కోరటాన్ని గమనించవచ్చు!

# రైస్ మిల్లర్ల ఆగడాలకు మూకుతాడు

**వరుస దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న యజమాన్యం......**

**సీఎంఆర్ రైస్ రికవరీలో దూకుడుగా వ్యవహరిస్తున్న జిల్లా పోలీస్ అధికారులు..**

**సంబంధిత అధికారి అవినీతి వల్లనే రైస్ మిల్లర్లు అవినీతికి పరకాష్ట.............**

**అవినీతి అధికారికి కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తున్న కొందరు రైస్ మిల్లర్లు.....**

**అవినీతికి పాల్పడ్డ మిగతా రైస్మిల్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి...,............**

**ఆ అవినీతి అధికారిని సస్పెండ్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**



నిర్మల్ జిల్లా కేంద్రంలో అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లులు



నిర్మల్ జిల్లా మార్చ్ 12 అమృత్ తెలంగాణ ౣ నిర్మల్ జిల్లా లొ గల రైస్ మిల్లుల లో పక్కా సమాచారంతో సీఎం రైస్ మిల్లర్ల యజమాన్యం పై కేసులు నమోదు నిర్మల్ జిల్లా లో రైస్ మిల్లర్లపై ఎన్ఫోర్స్మెంట్ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి గత ప్రభుత్వంలో కొందరు సిఎంఆర్ రైస్ వ్యవహారంలో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రెండు మూడు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ దూకుడు పెంచారని సమాచారం ఊపందుకుంది గత ప్రభుత్వ హయాంలో బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ వివరాలు సేకరించి అంచనా సొమ్మును రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లర్ల యజమాన్యంపై పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం హాట్ టాపిక్ గా మారింది గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండలతో రెచ్చిపోయిన రైస్ మిల్ యజమాన్యం ఇప్పుడు అయోమయంలో ఉండటం నిస్సహాయ స్థితిలో అధికార పార్టీ ప్రతినిధులను ఆశ్రయించడం వారు కూడా ఎలాంటి సహాయం చేయకపోవడంతో రైస్ మిల్లర్ల యజమాన్యం కు కఠిన శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయని న్యాయ నిపుణులు అంటున్నారు పలుచోట్ల రైస్ మిల్లర్ల యజమాన్యంతో కుమ్మక్కై నిర్మల్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్లు రైస్ మిల్లర్లకు సహకరించి ఇంతటి సొమ్ము బాకీ పడడానికి కారణం అయ్యారా...? అనే ప్రశ్న నిర్మల్ జిల్లాలో లేవనెత్తుతున్నారు సామాన్య జనాలకు అందించాల్సిన బియ్యం ఇలా పక్కదారి పట్టడం ఈ కుంభకోణం ద్వారా లక్షలకు కోట్లకు రైస్ మిల్లర్ల యజమాన్యం పడగలెత్తడంతో పౌరసరఫరాల అధికారుల పనితీరు పైన కూడా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఈ పరిణామాలు రాబోయే రెండు మూడు వారాల్లో నిర్మల్ జిల్లాలో కలకలం సృష్టించబోతున్నాయి రైస్ మిల్లర్ల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు అధికారులు సన్నదమవుతున్నారని విశ్వసనీయ సమాచారం

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రభుత్వం నూతన పథకాలను ప్రవేశపెట్టి దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికీ స్వయం సమృద్ధి కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వీటి ద్వారా దివ్యాంగులు తమ దైనందిన జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చునన్నారు. భవిత సెంటర్ ద్వారా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆలింకో సంస్థ సహకారంతో జిల్లాలో అర్హులుగా గుర్తించిన 91 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల 70 వేల రూపాయల విలువగల 133 ఉపకరణాలు వీల్ చైర్లు, శ్రవణ, దృశ్య, తదితర పరికరాలను కలెక్టర్ అందించారు. ఈ ఉపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులతో మాట్లాడుతూ వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి అందజేసిన పరికరాలను సరిగ్గా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, ఎంఈ ఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, దివ్యాంగులు, పోషకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బంగారిగూడ మోడల్ స్కూల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్నం భోజనం నాణ్యత ప్రమాణాలు, మెనూ ప్రకారం ఈ రోజు చేస్తున్న వంట, స్టోరేజ్ , తదితర పరిశీలించారు మరో వారం రోజుల్లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, విద్యార్థులు మంచిగా చదువుతున్నారని పరీక్షలు బాగా వ్రాస్తారని, మంచి మార్కులు సాధిస్తారని భరోసా ఇచ్చారు. ప్రతీ తరగతి గదిని పరిశీలించి పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా చదువుకోవాలని, ప్రతీ రోజూ దినచర్యలో భాగంగా ఉదయం, సాయంత్రం రివ్యూ చేసుకోవాలనీ, ప్రత్యేక తరగతులకు హాజరై , వీక్ గా ఉన్న సబ్జెక్టుల పై దృష్టి సారించాలని అన్నారు. ఏకధాటిగా చదవకూడదని, మధ్య మధ్యలో గ్యాప్ ఇస్తూ చదవాలని అన్నారు. విద్యార్థులకు ప్రతీ అంశం పై క్షుణ్ణంగా వివరిస్తూ , అర్థమయ్యేలా బోధించి , అనంతరం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూం లను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించి, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. వేసవి ని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ రాజశేఖర్,dmho, ఉపాధ్యాయులు,rbsk టీమ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# కెఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభ్యాస సామాగ్రి అందజేత

సారంగాపూర్: అమృత్ తెలంగాణ: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన కోర్వ నవీన్ రెడ్డి న్యాయవాది నెలకొల్పిన కోర్వ నవీన్ రామ క్రిష్ణ రెడ్డి ట్రస్ట్ (కెఎన్ఆర్) జాం/ హైదరాబాద్ గార్ల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జామ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు,ఇంగ్లీష్ డీ క్షణరీ లు అభ్యాస సామాగ్రి అందజేశారు.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జనార్ధన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య లు మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం కీలకమని,సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు ప్రగతి బాట పడతాయని అన్నారు. కోర్వ నవీన్ రెడ్డి న్యాయవాది కెఎన్ఆర్ ట్రస్టు అందించిన సహకారంతో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదివి పది పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని తల్లి దండ్రులకు పాఠశాలకు మండలానికి మంచిపేరు తేవాలని సూచించారు. ముందుగా పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం,మహేష్, లింగారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అదిలాబాద్ రూరల్ అడ్డగుట్ట పంప్ హౌస్, తాంసి మండలం లోని 33/11కేవి సబ్ స్టేషన్, హస్నాపూర్ లోని జొన్న పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సి.ఈ. కన్స్ట్రక్షన్ జె.ఆర్. చవాన్ , డి.ఈ. హరికృష్ణ , తాంసి మండలంలో గల 33/11 KV సబ్స్టేషన్ ను పరిశీలించారు. సబ్ స్టేషన్ పైన విద్యుత్ భారం, విద్యుత్ సరఫరాలో నాణ్యత , విద్యుత్ అంతరాయల గురించి అడిగి తెలుసుకున్నారు. అలానే రాబోయే రోజుల్లో గృహ , వ్యవసాయ కనెక్షన్ల కు నాణ్యమైన విద్యుత్ అందించాలనీ సూచించారు. రైతులు సాగు చేస్తున్న జొన్న పంటను కలెక్టర్ బుదవారం పరిశీలించి, పంటలకు సాగు నీరు అందక ఎండిపోతున్న తీరును , సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సాగు నీటి ఎద్దడి కారణంగా పంటల స్థితిగతులను రైతుల అభిప్రాయాలను, కారణాలను తెలుసుకొనుటకు తాంసీ మండలంలో క్షేత్ర సందర్శన నిమిత్తం నేపథ్యం లో హాస్నపూర్ గ్రామానికి చెందిన దర్శనాల రవి కిరణ్ S/o మల్లేష్ సాగు చేస్తున్న సుమారు 5 ఎకరాల లోని జొన్న, అర ఎకరంలో కూరగాయల పంటలను పరిశీలించడం జరిగింది. బోరు బావి ద్వారా సాగు చేస్తున్న ఈ జొన్న పంటలో నీటి ఎద్దడి కారణంగా పంట కొంత బాగం ఎండి పోతున్నట్లు రైతు కలెక్టర్ వివరించడం జరిగింది. నీటి ఎద్దడితో పాటు కరెంటు కోతల కారణంగా జొన్న పంట అంతటికి సరిమైన సమయంలో సాగు నీరు అందజేయలేక పోతున్నట్లు రైతు తెలిపాడు. కనీసం కొంత పంటనైనా రక్షించుకొనుట కై కౌలుకు చేస్తున్న సుమారు 2 ఎకరాల లోని జొన్న పంటను వదిలేసి, మిగతా సుమారు 3 ఎకరాలలో తన సొంత పొలంలో గల జొన్న పంటకు నీరు అందజేసి కాపాడుకుంటానని రైతు తెలపటం జరిగింది. బోరు బావుల్లో నీటి ఎద్దడిని గుర్తించిన రైతుల క్షేత్రాలలో గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా రీచార్జ్ స్ట్రక్చర్ ని ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందజేయవలిసిందిగా AE ని కలెక్టర్ ఆదేశించారు. అంతే కాకుండా, చుట్టు పక్కల గల రైతులతో కూడా సాగు నీటి ఎద్దడి గురించి అడిగి తెలుసుకోవటం జరిగింది. కలెక్టర్ వెంట SC EE చౌహాన్, ఇరిగేషన్ , మిషన్ భగీరథ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్,mro , ఎంపిడిఒ ,ఏ.ఈ.ఓ, రైతులకు తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# హెూ ఎగిరే మనసే.. ట్యూన్ లో ప్రయోగం



ప్రేమికుల గుండె గిల్లే మనసును సుతారంగా తాకే ఒక అందమైన పాట విని చాలా కాలమే అయ్యింది. స్వరాల హెూరులో సాహిత్యం వినిపించేది కూడా తక్కువే. ఇక ఇటీవలి కాలంలో లిరికల్ వ్యాల్యూస్ కంటే ట్యూన్ బేస్డ్ గానం యూత్ ని అలరిస్తోంది. ఇప్పుడు ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్ కళ్యాణం కమనీయం సాంగ్ దీనిని ప్రతిబింబిస్తోంది. 2023 సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా విడుదల కానుంది. కాన్సెప్ట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంతోష్ శోభన్ - ప్రియా భవానీ శంకర్ యూత్ హార్ట్ బీట్ ని టచ్ చేసే ప్రేమికులుగా నటించారు. ఇటీవలే విడుదలైన మొదటి పాట ఓ మానస ఇప్పటికే ఆకట్టుకుంది. తాజాగా హెూ ఎగిరే అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి కృష్ణకాంత్ సాహిత్యం అందించగా..శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించారు. కపిల్ కపిలన్ ఈ పాటను ఆలపించారు. యువహృదయాలను మీటే రొమాన్స్ ఈ పాటలో ప్రత్యేకం. ట్యూన్ పెప్పీగా ట్రెండీగా నేటితరానికి కనెక్టవుతుందనడంలో సందేహం లేదు. మ్యూజిక్ పరంగా డిఫరెంట్ ఇన్ స్ట్రుమెంటేషన్ ని శ్రవణ్ ప్రయత్నించారు. అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దేవి ప్రసాద్ - పవిత్ర లోకేష్ కీలక పాత్రల్లో నటించారు. కేదార్ శంకర్ ఓ ముఖ్యమైన పాత్రలో నటించారు . కార్తీక్ ఘట్టమనేని (సినిమాటోగ్రాఫర్) ..రవీందర్ (ప్రొడక్షన్ డిజైనర్) పనితనం ఈ ఫీల్ గుడ్ మూవీకి అదనపు అస్సెట్ కానుంది.

రేస్ లో దూసుకెళుతున్న యువహీరో..

యంగ్ హీరో సంతోష్ శోభన్ ఇటీవలే మంచి రోజులు వచ్చాయి చిత్రంతో సక్సెస్ ని ఖాతాలో వేసుకున్నాడు. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమా చిన్న సినిమాల్లో పెద్ద విజయం సాధించింది. పేపర్ బోయ్ ఏక్ మినీ కథ చిత్రాలతో నటుడిగా ప్రూవ్ చేసుకున్న సంతోష్ మంచి రోజులు వచ్చాయి తో కమర్శియల్ హీరోగాను ట్రాక్ లోకి వచ్చాడు. ప్రస్తుతం యంగ్ హీరో లైనప్ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో చిత్రంలో ఛాన్స్ అందుకుంటున్నాడు.

# పండగ చేసుకుని రెండేళ్లయింది : రవితేజ



మాస్ మహారాజా రవితేజ నటించిన లేటెస్ట్ ఎంటర్ టైనర్ 'ధామాకా'. ఈ ఏడాది ప్రారంభంలో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల్ని దక్కించుకున్నా రవితేజ 'ధమాకా' మూవీతో మళ్లీ సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేశాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'ఖిలాడీ' ఆ తరువాత 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల్ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తరువాత యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'తో ఊహించని విధంగా సక్సెస్ ని సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తున్నాడు. సక్సెస్ పండగ చేసుకుని దాదాపు రెండేళ్లు అవుతోందని ఈ సందర్భంగా రవితేజ గుర్తు చేసుకున్నారు 'ధామాకా' మూవీ బాక్సాఫీస్ వద్ద రాంపేజ్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ సెలబ్రేషన్స్ ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవితేజ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధమాకా' కోసం పని చేసిన టెక్నీషియన్స్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎడిటర్ ప్రవీణ్ పూడి ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లకు థాంక్స్ అన్నారు. టెక్నీషియన్స్ అంతా అద్భుతంగా పని చేశారని కార్తీక ఘట్టమనేని ఎక్స్ లెంట్ విజువల్స్ ఇచ్చాడన్నారు. సినిమాలో అందరం అందంగా వున్నామంటే దానికి కారణం కార్తీక్ ఘట్టమనేనినే అన్నారు. సినిమా విజయానికి ప్రధాన కారణం మా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ అని తనుసాలీడ్ మ్యూజిక్ ని అందించాడని ఈ సినిమాతో తను నెక్స్ట్ లెవెల్ కి వెళతాడన్నారు. 'ధమాకా' సక్సెస్ కి మరో కారణం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారని వారు సినిమాని ప్రమోట్ చేసిన విధానం సినిమాపై వారు చూపించిన పాజిటివిటీ చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. విశ్వప్రసాద్ విశేక్ అద్భుతమైన వ్యక్తులని ఈ బ్యానర్ లో నేను వరుసగా సినిమా చేస్తానని తెలిపారు. తులసీగారు చమ్మక్ చంద్ర జయరాం గారు చిరాగ్ ఇలా అందరూ అద్భుతంగా నటించారన్నారు. రావు రమేష్ హైపర్ ఆది 'ధమాకా'లో మరో హైలైట్. పాత సినిమాల్లో రావు గోపాల్ రావు అల్లు ఆరమలింగయ్య గారిలా అద్భుతంగా వినోదాన్ని పండించారని తెలిపారు. శ్రీలీల సినిమాకు మరనో అదనపు ఆకర్షణగా నిలిచింది. అందం అభినయంప్రతిభ అన్నీ తనలో వున్నాయన్నారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తను పెద్ద స్టార్ అవుతుందన్నారు. సినిమా విజయానికి ప్రసన్నకుమార్ డైలాగ్ లు మరో కారణమని తను రాసిన డైలాగ్ లని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. 'ఇంద్ర' స్పూఫ్ పర్సర్ బైక్ సాంగ్ ఐడియా తనదేనన్నారు. రామజోగయ్య శాస్త్రి కాసర్లశ్యామ్ మంచి సాహిత్యాన్ని అందించారని సినిమాకు త్రినాథరావు నక్కిన డ్రైవర్ నేను కండక్టర్ అంటూ నవ్వులు కురిపించారు. త్రినాథరావు ప్రసన్న కాంబో ఎప్పుడూ సూపర్ హిట్టే. సెకండ్ హ్యాట్రిక్ లోకి ఎంటరయ్యారు. ధమాకా సినిమాకు అభిమానులు చేసిన హడావిడీ అంతా ఇంతా కాదని పండగ చేసుకుని రెండేళ్లవుతోందని ఇకపై పండక్కి గ్యాప్ ఇవ్వొద్దు. పండగమీద పండగ చేసుకోవాలి' అన్నారు.

# ఆయన డైరెక్షన్ లో చేయాలని ఉందన్న ప్రభాస్..!



రెబల్ స్టార్ ప్రభాస్ బాహుబలి తో తన స్థాయిని పాన్ ఇండియా రేంజ్ కు పెంచుకున్నాడు. బాహుబలి తర్వాత తన ప్రతి సినిమా నేషనల్ వైడ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు ప్రభాస్. అలాంటి ప్రభాస్ తనకు ఒకరి డైరెక్షన్ లో సినిమా చేయాలని ఉందని చెప్పాడు. లేటెస్ట్ గా బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో లో గెస్ట్ గా వచ్చిన బాలయ్య ఆ షోలో తనకు డైరెక్టర్స్ లో మణిరత్నం గారంటే ఇష్టమని చెప్పాడు. ఆయన డైరెక్షన్ లో సినిమా చేయాలని ఉందన్న ఆసక్తిని చెప్పాడు ప్రభాస్. ఆయనతో పాటు బాపు గారి డైరెక్షన్ అంటే ఇష్టమని అన్నారు ప్రభాస్. బాపు గారి డైరెక్షన్ చేస్తున్నారనే తాను శ్రీరామరాజ్యం చేశానని అన్నారు బాలయ్య. పెదనాన్నతో భక్త కన్నప్ప తీసింది కూడా బాపు గారే అన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. బాపు గారి డైరెక్షన్ లో ప్రభాస్ సినిమా ఎలాగు చూడలేకపోయాం. సో ప్రభాస్ తనకు ఇష్టమైన మణిరత్నం డైరెక్షన్ లో అయినా సినిమా చేస్తాడేమో చూడాలి.ప్రభాస్ చేస్తాను అంటే మణిరత్నం కూడా ఆయనకు తగిన కథ సిద్ధం చేసి సినిమా చేసే అవకాశం ఉంది. ప్రభాస్ మణిరత్నం సినిమా అంటే ఆ మూవీ రేంజ్ వేరే లెవల్ లో ఉంటుంది. ప్రస్తుతం ప్రభాస్ సలార్ ఆదిపురుష్ ప్రాజెక్ట్ కె రాజా డీలక్స్ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలన్ని పూర్తయ్యాక కానీ ప్రభాస్ తన నెక్స్ట్ సినిమా చేసే ఛాన్స్ లేదు. సందీప్ వంగతో స్పిరిట్ కూడా ఈ సినిమాల తర్వాతనే ఉంటుందని తెలుస్తుంది.




# ఇస్మార్ట్ అందాల నిధి దాన్ని ఎక్కువ నమ్ముతుందట!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా తమిళంతో పాటు తెలుగులో కూడా చాలా సినిమాల్లో నటించింది. కానీ ఇప్పటి వరకు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. అంతే కాకుండా హీరోయిన్ గా వరుసగా ఆఫర్లను దక్కించుకోలేక పోతుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. అయినా కూడా ఈమెకు తెలుగు లో స్టార్ హీరోలకు జోడీగా ఆఫర్లు రావడం లేదు. హరి హర వీరమల్లు సినిమా విడుదల అయ్యి భారీ విజయం సాధిస్తే అయినా నిధి అగర్వాల్ కు తెలుగు లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి. తాజాగా నిధి అగర్వాల్ ఒకానొక సందర్భంగా అదృష్టం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సినిమా రంగంలో రాణించాలి అంటే అందం ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉండాలి. అదృష్టం అనేది లేకపోతే ఎవరికి ఏది కలిసి రాదు. సినిమా రంగంలో అదృష్టం అనేది అత్యంత కీలకం. కొన్ని కథలు వినడానికి అద్భుతంగా ఉంటాయి. కానీ సినిమా వేరే విధంగా వస్తుంది. విన్నప్పుడు.. పేపర్ పై ఉన్నప్పుడు కథలు సుమారుగా అనిపిస్తాయి. కానీ సినిమా గా వచ్చి భారీ విజయాలను సొంతం చేసుకుంటాయి. అందుకు కారణం 90 శాతం అదృష్టమే అంటూ నేను భావిస్తాను అంటూ నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. తనకు అదృష్టం కలిసి రావడం లేదు అన్నట్లుగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. కథలను పూర్తి స్వేచ్ఛ గా ఎంపిక చేసుకునే స్థాయికి నేను చేరుకోలేదు అన్నట్లుగా కూడా నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. డాన్స్ కు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటించాలని తాను కోరుకుంటున్నట్లుగా పేర్కొంది. ఇప్పటి వరకు పలు భాషల్లో నటించినా కూడా అన్నీ ఒకే తరహా పాత్రలను తాను చేసినట్లుగా ఆమె చెప్పింది. కమర్షియల్ సినిమాల్లో నటిస్తున్న కారణం గా ప్రతి పాత్ర కూడా ఒకేలా ఉంటుందని ఆమె చెప్పింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com